**AIIMS, Bibinagar starts Mobile Medical Unit services in Indriyala village.**



విద్యార్థులకు జూట్ బాగులు అందిస్తున్న వికాస్ భాటియా

# ప్లాస్టిక్ నిర్మూలనకు సహకరించాలి

**• ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా**

బీబీనగర్, నవంబర్ 17 : ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రజలు సహకరించాలని ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా అన్నారు. మండలంలోని ఇంద్రియాల గ్రామంలో బీబీనగర్ ఎయిమ్స్ ఆధ్వర్యంలో మొబైల్ మెడికల్ యూనిట్ సేవలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మారుమూల గ్రామాల్లో పేద ప్రజలకు వైద్య సేవలు అందించడానికి బీబీనగర్ ఎయిమ్స్ కృషి చేస్తుందని తెలిపారు. ఇంద్రియాల గ్రామంలో రెండు వారాలకోసారి మొబైల్ మెడికల్ యూనిట్ వైద్య చికిత్స అందిస్తామన్నారు. అనంతరం ప్లాస్టిక్ వాడమని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు. 128 మంది వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అలివేలు, ఎంపీటీసీ యాదగిరి, ఉపసర్పంచ్ సాయి, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, డీన్ రాహుల్ నరంగ్, మెడికల్ సూపరింటెండెంట్ నీరజ్ అగర్వాల్, వైద్యులు భూషన్, కిశోర్‌యాదవ్, చంద్రకళ పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షించాలి

● ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్‌భాటియా




విద్యార్థులకు జ్యూట్ బ్యాగులు పంపిణీ చేస్తున్న వికాస్‌భాటియా

**భూదాన్‌పోచంపల్లి, నవంబరు 17:** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా అన్నారు. మండల పరిధిలోని ఇంద్రియాల పాఠశాలలోని విద్యార్థులకు గురువారం బీబీనగర్ ఎయిమ్స్ మొబైల్ మెడికల్ యూనిట్ (ఎంఎంయూ) ఆధ్వర్యంలో ప్లాస్టిక్ రహిత పర్యావరణంపై అవగాహన కల్పించారు. ఎంఎంయూ వైద్య సేవల విస్తరణలో భాగంగా నిర్వహించిన కార్యక్రమానికి బీబీనగర్ ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్‌భాటియా ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు పర్యావరణ కాలుష్యంపై, ప్లాస్టిక్ రహిత పర్యావరణంపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు జ్యూట్ బ్యాగులను పంపిణీచేశారు. కార్యక్రమంలో నోడల్ అధికారి డాక్టర్ రష్మీకుందాపూర్, సర్పంచ్ అలివేలు, ఎంపీటీసీ యాదగిరి, ఉపసర్పంచ్ సాయిరాం, గ్రామపంచాయతీ కార్యదర్శి శివకుమార్, భూషణ్ కాంబ్లే, డాక్టర్ కిషోర్, డాక్టర్ చంద్రలేఖ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

• ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా

భూదాన్‌పోచంపల్లి : ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి విద్యార్థులంతా నడుం బిగించాలని బీబీనగర్ ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా కోరారు. గురువారం మండలంలోని ఇంద్రియాల ప్రభుత్వ పాఠశాలలో ఎయిమ్స్ మొబైల్ మెడికల్ టీంఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులచే సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులకు జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు. అలాగే హెల్త్‌క్యాంపు నిర్వహించి 128 మందికి బీపీ, షుగర్, హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా పర్యావరణానికి హాని కల్లుతుందన్నారు. నిషేధిత ప్లాస్టిక్ వినియోగానికి అడ్డుకట్ట వేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఇంద్రియాల గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుటకు తమవంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మొబైల్ టీం ద్వారా మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో 3 వేలకు పైగా రోగులకు వైద్య సేవలందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ డీన్ డాక్టర్ రాహుల్ నారంగ్, మెడికల్ సూపరింటెండెంట్ నీరజ్ అగర్వాల్, నోడల్ అధికారి డాక్టర్ రష్మి కుందాపూర్, సర్పంచ్ అలివేలు, ఎంపీటీసీ యాదగిరి, ఉప సర్పంచ్ ఉడుతల సాయి, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, ఎంఎంయూ ఫ్యాకల్టీ ఇన్‌చార్జ్ భూషణ్ కుంబ్లే, డాక్టర్ కిషోర్ యాదవ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ చంద్రలేఖ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు జ్యూట్ బ్యాగులు అందజేస్తున్న డైరెక్టర్ వికాస్ భాటియా

# ఆరోగ్య గ్రామంగా తీర్చిదిద్దుతాం: ఎయిమ్స్ డైరెక్టర్



ఇంద్రియాల గ్రామంలో రోగులకు వైద్యపరీక్షలు చేస్తున్న ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా

భూదాన్‌పోచంపల్లి, న్యూస్‌టుడే: గ్రామస్థులు సహకరిస్తే ఆరోగ్య గ్రామంగా తీర్చిదిద్దుతామని ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా అన్నారు. మండల పరిధిలోని ఇంద్రియాల గ్రామంలో బీబీనగర్ ఎయిమ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ మెడికల్ యూనిట్ సేవలను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో వైద్యసేవలు అందించే లక్ష్యంతో మొబైల్ యూనిట్‌ల ద్వారా క్యాంపులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. గ్రామస్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు మొబైల్ మెడికల్ యూనిట్ ద్వారా 3వేల మందికి వైద్యసేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు జూట్ బ్యాగులను పంపిణీ చేశారు. ప్లాస్టిక్ రహిత సమాజానికి విద్యార్థులు కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఎయిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ నీరజ్ అగర్వాల్, డీన్ రాహుల్ నారంగ్, నోడల్ అధికారి రష్మీ కుందాపూర్, ఎంఎంయూ ఫ్యాకల్టీ ఇన్‌ఛార్జీ భూషన్‌కాంబ్లీ, వైద్యులు కిషోర్‌యాదవ్, ఫార్మసిస్ట్ శాలిని, సర్పంచి అలివేలు పాల్గొన్నారు.